

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | ఆదివారం | నవంబర్ 26,2023 | www.navatelangana.com

కారులో కలవరం



- అచ్చంపేట కల్వకుర్తి కొల్లాపూర్ లో ఎదురుగాని
- ఓటర్లు మౌనం
- మార్పు కోసం ఓటర్ల పయనం
- దుసుకోపోతున్న కాంగ్రెస్
- ఆరు నియోజకవర్గాల్లో ఆ పార్టీ దే హవా
- ప్రజా వ్యతిరేకతను మూట మూట కట్టుకున్న బీఆర్ఎస్
- కల్వకుర్తి,మహబూబ్‌నగర్లో త్రిముఖ పోటీ

కారు పార్టీలో కలవరం మొదలైంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజల నాడి అంతుచిక్కడం లేదు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న బీఆర్ఎస్ క్రమంగా గ్రామాల్లో పట్టు కోల్పోతుంది. నిరుద్యోగులు విద్యార్థులు మైనార్టీలు అధికార పార్టీపై విశ్వాసం కోల్పోతున్నారు. పరిశీలిస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికార బీఆర్ఎస్‌కు ఆరు స్థానాల్లో ఎదురుగాలి వీస్తోంది. కల్వకుర్తి,మహబూబ్‌నగర్,మక్తల్,నియోజకవర్గం త్రిముక పోటీ ఉండగా మిగతా నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య గట్టి పోటీ నడుస్తోంది. ఎన్నికలకు గడువు నాలుగు రోజులే ఉన్నప్పటికీ ప్రజల నాడి దొరకక రాజకీయ పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తుంది. విస్తృత ప్రచారం ద్వారా గెలుపు కోసం తహతలాడుతోంది.

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మిగతా మధ్య పేజీలో...

ఓటు హక్కు వినియోగించుకున్న ఓపివోలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల్లో విధులు నిర్వహించే ఓ.పి.ఓ లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శనివారం గద్వాల ఎం .ఎ ఎల్ .డి డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఓపిఓల శిక్షణ కార్యక్రమం, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి అపుర్వ్ చౌహాన్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గానికి సంబంధించి 731 మంది ఉద్యోగ సిబ్బంది ఉన్నారని , పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియో గించు కుంటారని, ఈరోజు ,రేపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వనపర్తి, ఆలంపూర్, దేవరకద్ర ,కొల్లాపూర్ నియోజకవర్గాల నుండి వచ్చిన వారు ఆయా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును మొత్తం 7 రూమ్ ల లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించు కున్నా రని తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలట్ ఓటింగ్ ప్రక్రియలో ఓటరు లిస్టులో పేర్లు చెక్ చేయడం, రిజిస్టర్ లో పేరు నమోదు చేయడం, ఇంకు వేయడం, బ్యాలెట్ బాక్స్ నందు బ్యాలట్ పేపర్ వేయడం కలెక్టర్ దగ్గర ఉండి పరిశీలించారు. మాస్టర్ ట్రైనర్లచే ఓపిఓలకు పి.పి.టి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు ఎన్నికల నియమావళి ప్రకారం సిబ్బంది విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆలంపూర్ నియోజకవర్గానికి సంబంధించి ఎర్రవల్లి చౌరస్తా లో ని ఏకశిల పాటశాల నందు ఓ పి ఓ లకు శిక్షణ కార్యక్రమం, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి చంద్రకళ తో కలిసి కలెక్టర్ పరిశీ లించారు. ఓ.పి.ఓ లు మొత్తం 600 మంది ఉద్యోగులు ఉన్నా రని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకున్నారని తెలిపారు. ఓ.పి.ఓలు , ట్రైనర్లు ఓటు వేయని వారు రేపు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు వేయవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, ఆర్.డి. ఓచంద్రకళ, ఎస్.డి.సిసుబ్రహ్మణ్యం,ఎం.ఆర్.ఓ నరేందర్, మంజుల సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో పెట్టుకుని తిరుగుతే ఓట్లు వేయరు

- కొడంగల్ మరో రాయలసీమగా మారింది
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ- కోస్గి

నామినేషన్ వేసిన ఫోటో పెట్టుకుని తిరిగితే ప్రజలు గెలిపిస్తారని అనుకోవడం సిగ్గుచేటని ఎన్టీఆర్ లాంటి మహానుభావులకే ఓటమి తప్పలేదని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ నామినేషన్ వేసిన తర్వాత కొడంగల్ నియోజకవర్గం రాయలసీమగా మారిందన్నారు. గుండు మాల్ మండలంలోని ముదిరెడ్డిపల్లి లో మా తనయుడు ప్రచారం చేసి తిరిగి వస్తుంటే కారు పై దాడి చేయడం సరైనది కాదన్నారు. ప్రజల దగ్గరకు వెళ్లే దమ్ము ధైర్యం నీకు లేదని 9 సంవత్సరాలు నియోజకవర్గానికి నువ్వు చేసింది ఏదో ప్రజలకు చెప్పి ఓట్లు అడుగు దౌర్జన్యాలను చేస్తే వేయరని గుర్తించుకో. ముందు ఎమ్మెల్యేగా గెలువు తర్వాత ముఖ్యమంత్రి అవుదువు. వంద మందితో చైర్మన్ ఇంటి పైకి వెళ్లడం సరైంది కాదన్నారు. మరోసారి జరిగితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఓటు అనే ఆయుధంతో ప్రజలు తరిమికొడతారని అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్కు రైతుబంధు, దళిత బంధు, గృహలక్ష్మి మొదలైన పథకాలు అమలు చేయవద్దని ఫిర్యాదు చేశాడు. రైతుబంధు పంపిణీ చేసేందుకు సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఇది రేవంత్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఈనెల 28న రైతుల ఖాతాలో జమ చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, ఇజిఎస్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, వాయిస్ ఎంపీపీ సాయిలు, కౌన్సిలర్లు బాలేష్ మాస్టర్ శ్రీనివాస్, జనార్ధన్, బందప్ప, కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, వెంకట నరసింహులు, హనుమంతు, పోషప్ప, అమృతమ్మ ఉన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటేస్తే బుద్ధారం మునిగిపోతది

- కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- హన్వాడ

బీఆర్ఎస్ కు కారు గుర్తుకు ఓటేస్తే బుద్ధారం కారం తండా మల్యాపూర్ గ్రామాలు రిజర్వాయర్లో మునిగి పోతాయని కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులకు తెలిపారు. శనివారం తంకర దాచకపల్లి బుద్ధారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను రాష్ట్రమంత్రి శ్రీనివాస్ గౌడ్ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు ఇన్నేళ్లు కలిసి ఉండి గ్రామాలు రిజర్వాయర్లో మునిగిపోతే అందరూ ఎక్కడికి పోవాలని పిలుపునిచ్చారు కొందరు గ్రామస్తులు తమ స్వలాభం కోసం గ్రామాన్ని ప్రజలను తాకట్టు పెట్టారని అన్నారు. పదేళ్ల ఈ నియోజకవర్గాన్ని ఏలిన నాయకులు ఇలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామానికి నిధులు తీసుకొచ్చినానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల ను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తున్నాయని పదేళ్ల కాలంలో ఏ ఒక్క ఇల్లు గ్రామాలలో కట్టలేదని అన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు ఎన్ పి వెంకటేష్ మారేపల్లి సురేందర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, రాజునాయక్ లక్ష్మణ్, పాల్గొన్నారు

కాంగ్రెస్‌కి ఊరు ఊరునా బ్రహ్మరథం

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని గడి ముస్కన్ పల్లి, మద్దేల్ బీడు గ్రామాలలో శనివారం నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ చిట్టెం వర్ణిక రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యం , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని అన్నారు. వంట గ్యాస్ 500 రూపాయలకే అందిస్తామని అన్నారు. తదితర ఆరు పథకాలు వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని, అందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. మద్దేల్ బీడు గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



రాష్ట్రంలో డిసెంబర్ మూడో తేదీన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఒక మహిళగా మీ ఊరు వచ్చి మీకు మాట ఇస్తున్నానని చెప్పిన ప్రతి మాటను అమలు పరుస్తానని అన్నారు. అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడకుండా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

మహబూబ్‌నగర్

ఆదివారం | నవంబర్ 26,2023 | www.navatelangana.com

మా మద్దతు మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ కే

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ కు తమ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బంజారా తెలిపారు... శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనుల 60 ఏళ్ల కలను సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు... గిరిజనులకు రిజర్వేషన్ శాతాన్ని కూడా పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు... మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ నియోజకవర్గంలో లంబాడాలకు ప్రథమ ప్రాధాన్యతను ఇచ్చారన్నారు..గిరిజన భవన్ కు స్థలంతో పాటుగా, భవన నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయించి గిరిజన భవన్ నిర్మాణాన్ని మంత్రి పూర్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు... సేవాలాల్ మహారాజ్ ఆలయానికి స్థలంతో పాటుగా ఆలయ నిర్మాణానికి నిధులు కూడా కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎస్ జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్..... తదితరులు పాల్గొన్నారు.

సంతాపం ప్రకటించిన సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



టీఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, పూర్వ రాష్ట్ర కోశాధికారి ఎన్ కిష్టయ్య మాతృమూర్తి నీరటి చిన్న నర్సమ్మ మృతి పట్ల సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. అంత్యక్రియలు రేపు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కోస్గి పట్టణంలోని నారాయణపేట జిల్లా వారి వ్యవసాయ పొలంలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. వారి మృతికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.

మాక్ పోలింగ్ సందడి

నవతెలంగాణ మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో కొంతమంది విద్యార్థులు నాయకులుగా నిలబడగా మిగతా విద్యార్థులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్ మాట్లాడుతూ. ఓటింగ్ వయసు రాకముందే ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎన్నికల్లో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం,ప్రభుత్వం పాత్ర పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో అనుభవం సహాయపడుతుంది అని అన్నారు. పోలింగ్ నామినేషన్లు దాఖలు చేయడం బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం ఓట్ల లెక్కింపు ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ తదితర అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మాక్ పోలింగ్ సమయంలో విద్యార్థులు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభు,బాలరాజ్, రామచందర్, సత్తయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూంలు నిజమైన అర్హులకు కేటాయిస్తాం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఓటమికి భయపడి డబుల్ బెడ్రూంలు ఇస్తామంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్లో ఎంతమందికి ఇచ్చారో మా దగ్గర జాబితా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే డబుల్ బెడ్రూంలపై 'విచారణ జరిపించి ఆనర్హులకు ఇస్తే వాటిని రద్దు చసి నిజమైన అర్హులకు కేటాయిస్తామని తెలిపారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ సభ్యత సంస్కారం మరిచి మాట్లాడుతున్నారని, పార్టీ మారిన వారందరినీ గడియారం చౌరస్తా వద్ద కట్టేసి కొడుతానని మంత్రి చెప్పడం సరికాదన్నారు. మీ దౌర్జన్యాలు, బ్లాక్ మెయిల్ ను అసహ్యించుకొని పార్టీ నుంచి బయటకు వస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనైనా ప్రజాస్వామికంగా వ్యవహరించాల్సిన మంత్రి ఇష్టానుసారంగా ప్రవర్తించడం దుర్మార్గమని అన్నారు. పెద్ద చెరువు పనుల్లో ఎంత అవినీతి జరిగిందో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మహబూబ్నగర్లో ప్రజలు ప్రజాస్వామికంగా, స్వేచ్ఛగా బతకలాంటే ఈ అరాచక పాలన పోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఆలోచించి ఇలాంటి అరాచక పాలనకు స్వస్తి పలకాలని కోరారు. నేడు (ఆదివారం) జిల్లా కేంద్రానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు క్లాక్టవర్ వద్ద సమావేశం ఉంటుందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు ఎన్ పీ వెంకటేశ్, సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన డోప్ప శాంతయ్య(65) అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. శాంతయ్య(65) అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపా యలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఉపసర్పంచ్ ప్రియాంక చిరంజీవి, వార్డ్ మెంబర్స్ తాళ్లగడ్డ జనార్దన్ గౌడ్, డొప్ప లక్ష్మయ్య, డొప్ప కేశవులు, డేగవత్ లాలు, రాఘవపూర్ అబి . మన్యు యువసేన గ్రామ అధ్యక్షులు గుల్ల మల్లేష్, యాదయ్య, శ్రీను, లోక్య, గోపాల్, జంగయ్య, సంతోష్, లక్ష్మయ్య, వెంకటేష్,చిన్న జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే తాండాలలో అభివృద్ధి

మిడ్జిల్ : మా తండాలలో మా రాజ్యం కావాలని ఎన్నో సంవత్సరాల నుంచి గిరిజనులు ఆదివాసులు పోరాటాలు చేసిన పాలకులు ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్ర ఏర్పడినంక ముఖ్యమంత్రి కేసీఆర్ తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని గిరిజనులు అందరూ కూడా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. .కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట బంజారా ,ఇందల్ రాథోడ్ లోకేష్ నాయక్, రోహిత్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్ ,బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్,మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పచారం

మహమ్మదాబాద్/ గండీడ్: మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలనా.. 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలనా అని పరిగి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శనివారం ఉమ్మడి గండీడ్ మండల పరిధిలోని గాదిర్యాల్,చౌదర్పల్లి, మంగంపేట్, పెద్ద తండా, జూలపల్లి, రుసుంపల్లి, చిన్న వార్వాల్, పెద్దవార్వాల్,సాలనగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్సి చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, మహమ్మదాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి,గండీడ్ పార్టీ అధ్యక్షుడు పెంట్యా నాయక్, సర్పంచులు వెంకట్రాంరెడ్డి, వెంకటమ్మ,శ్రీదేవి,శ్రీనివాసులు,కిరణ్ కుమార్ రెడ్డి, రఘు యాదవ్,లలిత చెన్నారెడ్డి,నాయకులు గోపాల్ రెడ్డి,అశోక్ గౌడ్,గఫార్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

నవ తెలంగాణ- మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపు మాటలు నమ్మి ప్రజలు ఎవ్వరు కూడా మోసపోవద్దని 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అభివృద్ధి చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ ,జెడ్పిటిసి శశిరేఖ బాలు, కొత్త శ్రీనివాసులు గుప్తా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక నాయకులు మిడ్జిల్, వాడియాల ,కొత్తూరు, వెలుగోముల, రాణి పేట, వల్లభరావుపల్లి ,దోనూరు, గ్రామాలలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మంగమ్మ శ్రీనివాసులు, జంగారెడ్డి, నారాయణరెడ్డి, రాధిక ప్రతాప్ రెడ్డి, నాయకులు బాలయ్య జగన్ గౌడు, బంగారు, నవీనాచారి, బీమ్ రాజు, గంజి శేఖర్, గోపాల్ వెంకటయ్య, సుకుమార్, నరసింహ, రవీందర్, మల్లయ్య శ్రీను బరిగల రవీందర్ ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
గద్వాల, నారాయణపేట
ఆదివారం | నవంబర్ 26,2023 | www.navatelangana.com

కాంగ్రెస్ తోనే పేదలకు మేలు

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని వెలుమల్లపల్లి సర్వారెడ్డిపల్లి గాజర గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట నిలబెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం మనకు వద్దు అని , కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు మేలు జరుగుతుందని వారు తెలిపారు . కొండారెడ్డిపల్లి లో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో కెవియన్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. గువ్వల బాలరాజు ఓడిపోతానని భయంతో డ్రామాలు ఆడుతున్నారు ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని సూచించారు . 10 యేండ్ల పాలనలో కేజీ టు పీజీ దళిత బంధు బీసీ బందు రుణమాఫీ మూడు ఎకరాల భూమి డబల్ బెడ్ రూమ్ లు ఇంటికో ఉద్యోగం ఏమి కూడా రాలేదని వారు విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు. మాట్లాడుతూ రాష్ట్రంలో మరియు అచ్చంపేటలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని వంశీకృష్ణ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ముత్యాల లక్ష్మారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి జంగయ్య జనార్ధన్ ఖయ్యూం యూసుఫ్ ఉడుత మల్లేష్ అంజి రాజు మోహన్ ఇరటి మల్లేష్ తదితరులు ఉన్నారు .

ఆశీర్వదించండి చిట్టెం అభివృద్ధి చేస్తా

నవ తెలంగాణ ఊట్కూర్

బి ఆర్ఎస్ పార్టీ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని చిట్టెం చాణిక్య రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంల లో ప్రజలకు అందుతున్నాయనిన్నారు. రాబోయే రోజుల్లో గెలిచిన వెంటనే కేసీఆర్ ప్రభుత్వం నూతన పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. మెని పోస్ట్ గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు

మల్దకల్ : మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు వసంత కుమార్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవస్థానం నిర్వాహకులు పట్వారీ అరవిందరావు దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ విశిష్టతను వివరించి ఆయనకు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు వీర రెడ్డి శీను గోవర్ధన్ గౌడ్ వాల్మీకి పూజారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.: భక్తులకు అన్నదానం నిర్వహించిన దాతలు మల్దకల్ మండల కేంద్రానికి చెందిన మంజుల సురేష్ శెట్టి దంపతులు స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవ తెలంగాణ- గట్టు

జాతీయ కాంగ్రెస్ కేకేసి జోగులాంబ గద్వాల జిల్లా ఉపధ్యక్షుడ వెంకటేష్ గట్టు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గట్టు మండలం బోయలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జాతీయ కాంగ్రెస్ కేకేసి జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు. వెంకటేష్ .. ఆ పార్టీని వీడి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు...వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వెంకటేష్ తొ పాటు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తిమాప్ప,వడ్ల శ్రీను,ఉప్పరి మంజు, పార్టీ లో చేరారుఈ కార్యక్రమంలో గట్టు మండలం సర్పంచ్ సంఘాల అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు, గట్టు మండలం వాల్మీకి అధ్యక్షుడు రాము నాయుడు, గట్టు మండల వాల్మీకి ప్రధాన కార్యదర్శి నాగరాజు, హనుమంతు.ఖాసీం, కుంటిమల్ల భీమేశ్, ఎల్లం దొడ్డి రాజు నాయుడు,రాయపురం వీరేశ్, కంగారు తిమప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

బిఆర్ఎస్ తోనే పేదల అభివృద్ధి, సంక్షేమం

నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం బి ఆర్ఎస్ తోనే సాధ్యమని ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీని గెలిపించి పట్టం కట్టాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని గౌరారం, పర్వతాపూర్, దాసుపల్లి, కమ్మరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. మరింత అభివృద్ధి కోసం మూడోసారి మర్రి జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు శుద్ధమైన త్రాగు సాగునీరు రైతుల సంక్షేమానికి రైతుబంధు రైతు బీమా లాంటి ఎన్నో పథకాలను ఏర్పాటు చేశారని గ్రామాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించారని అన్నారు మరింత అభివృద్ధి కోసం నాగర్ కర్నూలు ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటు వేయండి

కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ.

నవతెలంగాణ- ధరూరు

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని గార్లపాడు, ఖమ్మంపాడు,ఉప్పేరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా లికర్ణాటక రాష్ట్ర స్పోర్ట్స్ అండ్ ఎస్టీ,యూత్ నాగేంద్ర.. డాక్టర్ శాణన్ ప్రకాష్ పటేల్,ఎమ్మెల్యే బసన్ గౌడ హాజరైన్నారు.. గ్రామంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని,బిఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మకండి...పదేళ్ల పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పని చేయని పార్టీలను బొందపెట్టలన్ని కర్ణాటక రాష్ట్ర మంత్రులు గద్వాల నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.. మీ బహుజన బిడ్డగా వచ్చిన సరితమ్మకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది.. గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక తెలంగాణ ప్రజల భద్యత ఉందని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి గద్వాల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసి నాంది పలకాలని పిలుపునిచ్చారు... కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ మాట్లాడుతూ..గత పాలకుల ఆధీనంలో బందీగా మారినా పరిపాలన మరాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్, గృహలక్ష్మీ క్రింద 500 గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సర్వీసు, నెల వారి అవసరాలకు 2500 ఆర్థిక సహాయం,18 సంవత్సరాల నిండిన యువతికి ఎలక్ట్రానిక్ స్కూటీ,రైతుకు 15000 వేలు,కౌలు రైతులకు 12000 వేల రూపాయలు తదితర సంక్షేమ పథకాలను తెలియజేస్తూ.. కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిన మీ యొక్క ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సరితమ్మ ఓటర్లను అభ్యర్థించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సతీమణి భువనేశ్వరి, మధుసూదన్ బాబు,ఆనంద్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జాకీర్, గార్లపాడు నాయకులు చంద్ పాష,మల్లేష్ రవి,జలాల్ సాబ్,గిరి, ఖమ్మపాడు సర్పంచ్ పార్వతమ్మ, లక్ష్మారెడ్డి, గోవింద్,ఉప్పేరు మోతీలాల్, సమీర్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం

నవతెలంగాణ వీపనగండ్ల

గ్రామాల అభివృద్ధి బి ఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సంపత్ రావు పల్లి సర్పంచ్ రామేశ్వరరావు , తూముకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి , ఎండి సర్దార్ అన్నారు మండల పరిధిలోని కల్వరాళ్ల , పుల్గర్ చర్ల, వీపనగండ్ల, సంపత్ రావు పల్లి, గోవర్ధన గిరి, పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, రైతు సంక్షేమ ఉండాలంటే బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు రాష్ట్రం, నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే సీఎం కేసీఆర్ కు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి మరొకసారి అవకాశం ఇవ్వాలని వారు పేర్కొన్నారు 30 తేదీన జరిగే ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చపల సాయి బాబా, బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాబు రెడ్డి, కోటిరెడ్డి, కోదండడం, రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి ఎత్తం బాలస్వామి, కరుణాకర్ రెడ్డి, ఏటూరి కురుమయ్య, రజాక్, శేఖర్, బుచ్చన్న, లక్ష్మయ్య, కోటి, రాముడు, జనార్దన్ రెడ్డి ,మీసాల మహేష్, పరశురాముడు, పరమేష్, గోపాల్, ఆంజనేయులు కోటేశ్వర్, మీసాల పరమేష్ పాల్గొన్నారు.

నడిగడ్డలో పేదవర్గాల కోసం పనిచేస్తా..

ధరూరు : కె.టి.దొడ్డి మండల కేంద్రం,ధరూర్ మండలంలోని కోతులగిద్ద,నెట్టెంపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ గారులి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన లిగొంగళ్ల రంజిత్ కుమార్ కిలి గ్రామస్తులు పూలవర్షం కురిపించి బ్రహ్మరథం పట్టి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. నెట్టెంపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ..నడిగడ్డ అభివృద్ధి కావాలంటే ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని నడిగడ్డ ప్రాంతంలో సింహాన్ని గెలిపిస్తే అట్టడుగు పేదవర్గాలు గెలిచినట్టేనని ఆత్మగౌరవం,విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమం కోసం ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని నడిగడ్డ ప్రజలు చిత్తశుద్ధి గల బహుజన నాయకుడికి తమకు ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపైన బహుజన జండా ఎగురవేసి గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామని ఈ సందర్భంగా అయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆత్మగౌరవం లేకుండా బంగ్లాల కింద అణచబడ్డ జాతులను మేల్కొల్పడానికి మీ బహుజనుల పేదోడి బిడ్డగా మీ ముందుకు రావడం జరిగిందని అన్నారు.కుటుంబ పాలనలో నడిగడ్డకు అభివృద్ధి ఏమి జరగలేదని, బంగ్లా కుటుంబ పాలనను ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి గద్దె దించాలని ఆయన కోరారు నడిగడ్డలో విద్య,వైద్యం,అభివృద్ధి, సంక్షేమం కావాలంటే రాజ్యాధి కారంతోనే సాధ్యమని కావున జరగబోయే ఎన్నికల్లో బరిలో నిలబడి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరవేస్తామని ఈ సందర్భంగా నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు రంగస్వామి,అవనిశ్రీ,నాగేష్ యాదవ్, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు,ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు కార్యదర్శి రాము, గ్రామ నాయకులు వీరన్న,రామకృష్ణ, కె.రామకృష్ణ, ఎల్లప్ప ,గు డిసె శివన్న,మహాలింగప్ప, రమేష్,దేవన్న, నాగేష్, మాబన్న, ప్యాట్లసురేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వండి.

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని మస్తీపురం గ్రామంలో శనివారం ఆత్మకూరు ,అమరచింత, నర్వ మండలాలలోని వివిధ గ్రామాల చర్చి పాస్టర్ల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశం నందు కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వా లన్నారు.కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ జెర్మియా ,వివిధ గ్రామాల పాస్టర్లు పాల్గొన్నారు.

27న ప్రియాంక గాంధీ రాక

నవతెలంగాణ-ధరూర్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో స్వర్గీయ ఇందిరాగాంధీ మనవరాలు ప్రియాంక గాంధీ ఈనెల 27న సోమవారం నాడు జరిగే బారీ బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని నలు మూలలా నుంచి లక్ష మందితో సభ నిర్వహించేందుకు పల్లె, మండల,పట్టణ నాయకులు సిద్ధం కావాలని సరితమ్మ పిలుపునిచ్చారు.

గడపగడప కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ - ధరూర్

గద్వాల పట్టణంలోని షెరల్లి వీది 27,28వ వార్డ్ లలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ గడపగడప ప్రచారం నిర్వహించారు... కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లతో పాటు మేనిఫెస్టో 66 పథకాలను ఓటర్లకు తెలియజేస్తూ ప్రచారం చేస్తూ మీ ఆడబిడ్డగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సరితమ్మ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు,టిడిపి గంజిపేట్ రాములు, యూసుఫ్,తదితరులు ఉన్నారు

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోనీ చౌదర్పల్లి అన్నారం పోల్కంపల్లి కొండారెడ్డిపల్లి జాజాల ఉమ్మాపూర్ గ్రామాలలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు ఎంపీపీ బీమమ్మ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో గడప గడప తిరుగుతూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో లాలు యాదవ్ సంఘం అధ్యక్షులు అంజి శ్రీశైలం సురేందర్ సైదులు పుల్లయ్య సత్యం స్కైలాబ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

కారులో కలవరం



కాంగ్రెస్‌లో చేరిన అబ్రహం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కారు పార్టీలో కలవరం మొదలైంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజల నాడి అంతుచిక్కడం లేదు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న బీఆర్ఎస్ క్రమంగా గ్రామాల్లో పట్టు కోల్పోతుంది. నిరుద్యోగులు విద్యార్థులు మైనార్టీలు అధికార పార్టీపై విశ్వాసం కోల్పోతున్నారు. పరిశీలిస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికార బీఆర్ఎస్‌కు ఆరు స్థానాల్లో ఎదురుగాలి వీస్తోంది.కల్వకుర్తి, మహబూబ్‌నగర్,మక్తల్,నియోజకవర్గం త్రిముక పోటీ ఉండగా మిగతా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య గట్టి పోటీ నడుస్తోంది. ఎన్నికలకు గడువు నాలుగు రోజులే ఉన్నప్పటికీ ప్రజల నాడి దొరకక రాజకీయ పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తుంది. విస్తత ప్రచారం ద్వారా గెలుపు కోసం తహతలాడుతోంది.

ఆరు స్థానాల్లో ఎదురీత

బీఆర్ఎస్‌కు ఆరు స్థానంలో ఎదురుగాలి వీస్తోంది. ప్రధానంగా అచ్చంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ దూకుడు పెంచారు. రెండుసార్లు ఓడిపోయిన సానుభూతి ప్రజల్లో ఉంది. అధికారం బీఆర్ఎస్ అభ్యర్థి వ్యవహార శైలితో ఈ ప్రాంత ప్రజలు విసిగి వేసారి పోయారు. మాట్లాడే తీరు కార్యకర్తలతో ఆయన కు సంబంధాలు తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. ఆయన వ్యక్తిగత పోగొట్టడం వల్లనే ఓటమిని మూట తట్టుకునే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా కనిపిస్తున్నాయి. కల్వకుర్తి లోను ఇదే పరిస్థితి నెలకొన్నది. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కాంగ్రెస్ నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి బీజేపీ నుంచి ఆచారి బరిలో ఉన్నారు.. ఇక్కడ ముగ్గురి పోటీ నడుస్తోంది. బీజేపీ భారీగా ఓట్లు తీర్చడంతో గెలుపోటములపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. బీసీ రెడ్డి సామాజీక వర్గం అనే అంశాలు గెలుపోటములను ప్రభావితం చేసే అవకాశాలున్నాయి.ఇక కొల్లాపూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బీరం హర్షవర్ధన్ రెడ్డి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. ఇక్కడి నుండి మాజీమంత్రి కష్ణారావు కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచారు. నియోజకవర్గం అంతా జూపల్లి ప్రచారంలో అనూహ్య స్పందన ఉంది.ఇక్కడ బీజేపీ, బీఎస్పీ పార్టీలు నామ మాత్రమే. అయితే ఇక్కడినుండి నిరుద్యోగ యువతీ శిరీష బర్రెలక్క స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈమెకు జాతీయ అంతర్జాతీయ సోషల్ మీడియా మీడియా యూట్యూబ్ ఛానల్ విస్తత ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. బర్రెలక్క పడే ఓట్లతో ఇక్కడ గెలుపోటములు మారే అవకాశాలు ఉన్నాయి. నాగర్ కర్నూల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డికి సానుకూలమైన వాతావరణం ఉంది. ఇక్కడి నుంచి బరిలో దిగిన కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రెండు పర్యాయాలు గెలిచిన మర్రి జనార్ధన్ రెడ్డి పై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ వ్యతిరేకతను కాంగ్రెస్ ఏ మేరకు తమ వైపు తిప్పుకుంటుందో చూడాలి. అలంపూర్ మక్తల్ నారాయణపేట లోని వీఆర్ఎస్ కు ఎదురుగాలి వీస్తోంది. మక్తల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన వాకిట శ్రీహరి కాంగ్రెస్ నుండి బరిలో నిలిచారు. ఇక్కడ నుండి పలు మార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై కనిపిస్తుంది. ముఖ్యంగా అతి పెద్ద బీసీ సామాజిక వర్గము నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వాకిట శ్రీహరి ఎన్నికల్లో గెలుపు ఖాయమని చర్చ సాగుతోంది. ఇక మహబూబ్నగర్ దేవరకద్ర జడ్చర్ల వనపర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ కు అనుకూల వాతావరణము ఉంది. ఇక్కడ వ్యతిరేకత ఉన్నప్పటికీ అధికార పక్షానికి చెందినవారు అన్ని సామాజిక వర్గాలను ఉంచుకున్నారు. విచ్చలవిడిగా ఎన్నికల ఖర్చు చేయడమే రాక అధికార యంత్రంగాన్ని ఉపయోగించుకొని గెలిచే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.

ప్రజా సమస్యలను గాలికి

రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్. ప్రజా సమస్యలను గాలికి వదిలేసింది. ముఖ్యంగా నిరుద్యోగులను ఏమాత్రం పట్టించుకోలేదు. నోటిఫికేషన్లు వేయడమే తప్ప వాటి నిర్వహణలో పార దర్శకత లోపించింది. రుణమాఫీ దళిత బంధు బీసీ బంధు పథకాలను అమలు చేయడంలో పూర్తిగా వైపల్యం చెందింది. రెండు పడకల గదుల నిర్మాణంతోపాటు పాలమూరు రంగారెడ్డి ఉత్పత్తుల పథకం పనులు ఆలస్యం కావడం సైత అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. మొత్తం 12 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఆరు స్థానాలలో ఎదురీత లో ఉంది.

బీజేపీని ఓడించాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ- పాన్‌గల్

బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీపీఐ(ఎం) కొల్లాపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పాన్‌గల్ మండలం తెల్లారాల పల్లి గ్రామంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత ఉన్మాద రాజకీయాలు పాల్పడుతుందన్నారు.కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య, విచ్ఛిన్నం చేసే కుట్రలు బీజేపీ వ్యవహరిస్తుందన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి మత ఉన్మాద పార్టీని ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, పట్టి సీనియర్ నాయకులు నాగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్, ఎం కృష్ణయ్య, వేణుగోపాల్, మహబూబ్బాషా, నాయకులు సర్పంచ్ ఆరు మౌలాలి, జి వెంకటయ్య, భగత్,కుమార్, జమ్ములయ్య, చిట్టెమ్మ, వెంకటమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవ తెలంగాణ-బిజినేపల్లి

నాగర్ కర్నూల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నాగర్ కర్నూల్ నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన డాక్టర్ కూచిపుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పేదలకు ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. నేటికీ బలహీన వర్గాలకు పెన్షన్లు, కానీ రేషన్ కార్డు కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కానీ ఇవ్వకుండా మాయమాటలు చెప్పి కాలా అని వెలిబుచ్చిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రాజెక్టు నిర్మించి కాలువల ద్వారా నీళ్ల తెచ్చామని గొప్పగా చెబుతున్నారు కానీ ఆనాటి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణాలు కాలువలతోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఉచిత కరెంటు మా ప్రభుత్వం ఇస్తుందని చెప్పడం కాదని గతంలోనే కాంగ్రెస్ హయాంలోనే ఉచిత కరెంటు ఇచ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నాగార్జునసాగర్ నెట్టెంపాడు బీమా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిర్మించి 70 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిందన్నారు.కార్యక్రమంలోని కాంగ్రెస్ నాయకులు మస్కూరి బంగారయ్య వంగ రామన్ గౌడ్, మండల అధ్యక్షులు సుహాసిన్ రెడ్డి, వెంకటస్వామి గంగనమని తిరుపతయ్య ,మిద్దె రాములు ,నజీర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కు అయ్యారు

- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవ తెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను నుంచి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కుమ్మక్కై ఓటమి భయంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ సమీపంలో పట్టుబడిన నగదు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిదే అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. శనివారం తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అధికార పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లిన గ్రామస్తులు నిలదీస్తున్నారు. దీంతో ఓటమిని నిర్ధారించుకున్న అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బిజెపి నాయకులు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారు. వారు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన చివరకు సత్యమే జయిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. బిజెపి కేంద్రంలో, బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలో ఉండి కల్వకుర్తి నియోజకవర్గానికి చేసింది ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు వద్దకు వచ్చి ఏడుపులు, తూడుపులతో ప్రజలో సెంటిమెంట్ రగిలించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వారు అబద్ధాలతో ఎన్ని జిమ్మిక్కులు చేసినా నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చేసే నాయకుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని, ఈ ప్రాంతాన్ని విద్యారంగంలో అభివృద్ధి చేస్తానని చెప్పారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీల నాయకులకు ఓట్లు వేస్తే వృధా అవుతాయని అన్నారు. విద్య, వైద్యం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను నియోజకవర్గంలో నుంచి తరిమివేయాలని కోరారు.

కమ్యూనిస్టులతోనే అభివృద్ధి సాధ్యం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - వీపనగండ్ల

కమ్యూనిస్టులతోనే అభివృద్ధి సాధ్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు అన్నారు. మిర్యాలగూడ సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ,జూలకంటి రంగన్నఎన్నికల ప్రచారం భాగంగా వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) నాయకులు శనివారం మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆళ్లగడ్డ, ఇందిరానగర్ కాలనీలలో ప్రచారం చేశారు. సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సతీమణి సుజాత, కోడలు దివ్యతో ఎముమ్మరంగా ఇంటింటి కి వెళ్లి రంగన్నను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు అనేక అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ భూములకు సాగర్ ఎడమకాల నుండి లిఫ్ట్ ద్వారా రైతులకు సాగునీరు అందించి జరిగిందన్నారు. అదేవిధంగా ఆ లిఫ్టులకు ఉచిత కరెంటు సౌకర్యం కోసం 12 రోజులపాటు నిరవధిక నిరవధి దీక్ష, మరియు నిరాహార మరియు నిరాహార దీక్ష చేసి సాధించడం జరిగిందన్నారు వేలాదిమంది పేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల మంజూరు లో చేసి సాధించడం చేసి సాధించడం జరిగిందన్నారు. 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో జూలకంటి రంగన్నను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో ఇప్పించి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సాయి లీల, మిర్యాలగూడ నియోజకవర్గ , తాళ్ల గడ్డ, ఇందిరా నగర్ కాలనీ నాయకులు, నాయకురాలు పాల్గొన్నారు

నా గెలుపు నాది కాదు

- శ్రమజీవులు, రైతన్నలు, ప్రజలగెలుపు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- పెద్దమందడి మండలంలో విస్తృత ప్రచారం



నవతెలంగాణ- వనపర్తి

"నా గెలుపు నాది కాదు.. శ్రమజీవులు రైతన్నలు ప్రజల గెలుపుగా భావిస్తాను " అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, వనపర్తి నియోజక వర్గ బి.ఆర్.ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి, మణిగిళ్ల, మోజర్ల, మదిగట్ల, అమ్మపల్లి, ఆల్వాల, చిన్న మందడి, దొడగుంట పల్లి, అంకాయ పల్లి తండా గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సాగునీళ్లు తెచ్చి బతుకు దెరువుకు బాటలు వేశానన్నారు. తాను మాట్లాడే ప్రతి మాట, ప్రతి పని రేపటి భవిష్యత్తు, బతుకు దెరువు కోసమేనని ఆయన చెప్పారు. కాలువలు తవ్వించి నియోజకవర్గానికి సాగునీళ్లు తీసుకుని వచ్చానన్నారు. రేపటి భవిష్యత్తు మొత్తం వ్యవసాయం రంగం మీదనే ఆధారపడి ఉంటుందన్నారు. ముందు చూపుతో వ్యవసాయ ఆదారిత పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నరు. రైతుల పొలాలకు వెళ్లేందుకు కూడా బాటలు వేయడం జరిగిందన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే సిఎం కెసిఆర్ తనను వ్యవసాయ శాఖ మంత్రిని చేయడంతో కష్టపడి పనిచేసి వ్యవసాయానికి వన్నె తెచ్చానని, వనపర్తి పేరును నిలబెట్టానని మంత్రి చెప్పారు. ప్రజలకు, రైతులకు మంచి జరగాలనుకున్న వారందరు మన వెంబడి ఉన్నారన్నారు. అర్థకు అమురుతుందని అనుకున్న వాళ్లు పక్కకు వెళ్లాం న్నారు. వాళ్ల గురించి మనకు అవసరం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. "ఎట్లా చేస్తు న్నారో ఎట్లా ఇస్తున్నారో తెలియదు కానీ 24 గంటలు ఉచిత కరెంట్‌ను సిఎం కేసిఆర్ ఇస్తున్నారు" అని రైతులు చెబుతున్నారు అన్నారు. కాంగ్రెస్ పాలనలో దొంగలు ఉండే కరెంట్ ఎప్పుడు వస్తుందో అని రైతులు పాటలు పాడుకునేవాళ్ళన్నారు. కాంగ్రెస్ వాళ్లు వాళ్ల హయాంలో రైతులకు ప్రజలకు కరెంట్ కష్టాలు మాత్రమే ఇచ్చారని, భవిష్యత్తు లో కూడా కాంగ్రెస్ వస్తే రాష్ట్రం పరిస్థితి, ప్రజల జీవితాల పరిస్థితి ఆగం అవుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ రైతు బీమా తరహాలో వాళ్లకు కెసిఆర్ భీమాను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ను నమ్ముకుంటే కష్ట కాలం తప్ప ఒరిగేది ఏమి లేదన్నారు. సాగునీళ్లు ఇవ్వడం వల్ల రాష్టంలో 2.5 కోట్ల మందికి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల మీద ఉపాధి దొరుకుతుందన్నారు. 10 సంవత్సరాల కాంగ్రెస్ హయాంలో 24 వేల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. 9 ఏండ్ల కాలంలో 1లక్ష 62 వేల ఉద్యోగాలు ఇచ్చా మన్నారు. వాళ్ల హయాంలో 3.30 లక్షల మందికి కంప్యూటర్ ఉద్యోగాలు మన ప్రభుత్వం హయాంలో 6.30 లక్షల కంప్యూటర్ ఉద్యోగాలు వచ్చాయని, ఉద్యోగాలు ఇచ్చేది తమ ప్రభుత్వమేనన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో గెలిచేది మనమేనని, వచ్చేది మన ప్రభుత్వమేనని, మన పనులు మనం చేసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో రైతుబందు వేస్తే కెసిఆర్ కు ఓట్లు పడుతాయి అని కాంగ్రెస్ వాళ్ల లెటర్లు పెట్టారన్నారు. ఎన్నికలకు రైతు బంధు కు సంబంధం లేదని రైతులకు ఇబ్బందులు అవుతాయాని వివరణలు పెడితె స్పందించిన ఈసి రైతు బంధు ను వేయడానికి అనుమతులు వచ్చాయన్నారు. 56 సంవత్సరాలు ఆంధ్ర పాలనను చూసామన్నారు. 9 ఏండ్ల నుండి కృష్ణనది నీటి వాటా తేలలేదన్నారు. ఈ విషయం పై కేంద్రం ఇంత వరకు ఏమి మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కూడా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తగా 1 కోటి 37 లక్షల భూమి 5 ఎకరాల లోపు ఉన్నవార ఉన్నారని, 5 ఎకరాల లోపు ఉన్నవాళ్లకు బ్యాంక్ వాళ్లు రెండు లక్షల లోన్ ఇవ్వరని, అలాంటప్పుడు రెండు లక్షల రుణమాఫీ ఎట్లా చేస్తారని, కాంగ్రెస్ వాళ్లు చెప్పే అబద్దాలను ప్రజలు గ్రహించాలన్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

మదిగట్ల గ్రామంలో బిజెపి పార్టీ నుండి 10 మంది నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, నాయకుడు నాగం తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేద్దాం.. అభివృద్ధిని కొనసాగిద్దాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ- కొల్లాపూర్

కారు గుర్తుకు ఓటు వేద్దాం - అభివృద్ధిని కొనసాగిద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.శనివారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలు 20 ఏళ్ళ నియంత పాలనకు ప్రజారంజకపాలనకు మధ్య జరిగే యుద్ధం అని అన్నారు.90 లక్షలతో సీసీ రోడ్లు, 10 లక్షలతో మత్స్యకారుల సొసైటీ భవనం,10 లక్షలతో మహిళ సమైఖ్య భవనం మంజూరు చేశామన్నారు. బీఆర్ఎస్ గవర్నమెంట్ వచ్చిన వెంటనే వృద్ధులకు దశల వారీగా 5000 పింఛను ఇవ్వబోతుందదన్నారు. వికలాంగులకు పింఛను పెంచుతామని, తెల్లరేషన్ కార్డులు, ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం కల్పిస్తామని,400 రూపాయలకు సిలెండర్ ఇస్తామని బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు. సిఎం.కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. .ఈ ఎన్నికల ప్రచారంలో వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పలువురు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ద్వారానే కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అనంతరం వడ్డేవాడ కాలనీలో ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డికి, సర్పంచ్ వెంకట స్వామికి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం కు ఘనంగా సన్మానం చేశారు.



కాంగ్రెస్ మాయ మాటలు మాకొద్దు

నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని చుక్కాయిపల్లి బిఆర్ఎస్ నాయకులు రమేష్ యాదవ్ శేఖర్ రామకృష్ణ నేతృత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థి భీరం హర్షవర్ధన్ రెడ్డి కి మద్దతుగా వార్డు ప్రజలు ముందుకు కదిలారు. కెసిఆర్ సంక్షేమ ఫలాలను తాము పొందుతున్నామని ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు ,రైతుబంధు, ఇవి మాత్రమేకాకఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ఇస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు,ఎల్.ఓ.సిలను అందుకున్నామని అందుకే కేసిఆర్ సర్కార్ కు రుణపడి ఉంటామని వార్డు సభ్యులు ముక్తకంఠంతో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి గులాబీ కండువా శ్రీరామరక్ష అని కెసిఆర్ నాయకత్వం అవసరమని సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు వైకుంఠధామం ఫల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయనను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా



నవతెలంగాణ- వనపర్తి

ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా సూచించారు. వనపర్తి ఐడిఓసి కార్యక్రమంలోని ప్రజా వాణి మందిరంలో ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న మైక్రో అబ్జర్వర్లుకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సాధారణ ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా, వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణ కోసం ఈసీఐ నిబంధనలకు అనుగుణంగా మైక్రో ఆబ్జర్వర్లను నియామకం చేశామన్నారు. ఎన్నికల విధులలో చేయవలసిన,చేయకూడని విధివిధానాలను మాస్టర్ ట్రేడర్లచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పోల్ డే రోజు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరగడానికి మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని అన్నారు. వనపర్తి లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పిఓ, ఏపిఓల విధి నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సరళి పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని నిలపెట్టేలా వనపర్తిలో నిబద్ధతతో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి అధికారి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమూల్ పవర్ మైక్రో అబ్జర్వర్ల నోడల్ ఆఫీసర్, మాస్టర్ ట్రేట్కనర్, మైక్రో అబ్జర్వర్ల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో అందరికీ సంక్షేమ పథకాలు..

- కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్



నవతెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే బడుగులందరికీ సంక్షేమ పథకాలు అందుకు ప్రతి ఓటరు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కల్వకుర్తి విఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోనీ పల్లి, రాచూర్ తండా, రాచూర్ , కుప్పగండ్ల , పెద్దాపూర్ , బండోన్ పల్లి, బొల్లంపల్లి, చెదురుపల్లి,లింగారెడ్డిపల్లి పోతేపెళ్లికుట్ర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గం లోబీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే గెలిస్తేనే రాష్ట్రంలో కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని వారు తెలిపారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయఅన్నారు. అందుకు ప్రజలందరూ టిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గండికోట రాజు, సర్పంచ్ జయమ్మ పర్వతాలు, ఎంపిటిసి వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, పాలసీతల్లికరణ కేంద్రం అధ్యక్షులు రవి,శంకర్ నాయక్, శ్రీశైలం, అంజయ్య, పుట్టా రామిరెడ్డి, వెంకటయ్య గౌడ్, యాదమ్మ రామచంద్రయ్య , సోమయ్య , వెంకట్ రెడ్డి , కొండల్ యాదవ్ ,తనీష్ యాదవ పాల్గొన్నారు.

ఇంటింటికి బీఆర్ఎస్



నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేశారని, మరింత అభివృద్ధి చేసేందుకు మరొక అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే బీరం తల్లి బిచమ్మ ఐదవ వార్డులో శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఐదవ వార్డుకు చెందిన యువకులకు బిఆర్ఎస్ కండువాలు వేశారు ప్రచారంలో 400 గ్యాస్ సిలిండర్ సన్నబియ్యం ఆసరా పెన్షన్లు 2000 నుండి 516 వరకు అందిస్తుందని రైతుబంధు 16 వేలకు పెంచుతూ పేద మహిళలకు 3000 రూపాయలు కల్యాణ లక్ష్మి కేసీఆర్ బీమా సంక్షేమ పథకాలు అందివ్వబోతుందన్నారు దివ్యకాలిక సమస్యలైన స్మశాన స్థలం132 రోడ్లు సైడ్ డ్రైనేజీలు వేశారని మరొకసారి అవకాశం కల్పిస్తే ఎంతో అభివృద్ధి చేస్తారని వారు వివరించారు వారి వెంట నాయకులు జాఫర్ మల్లీ ఖాదర్ బాషా సింగిల్ విండో డైరెక్టర్ పరుశురాం యాదగిరి బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

6

నాగర్ కర్నూల్

ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో ఎంపీపీ కొమ్ము మధు చేరిక

-తెలకపల్లి : మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొమ్ము మధు శనివారం బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొమ్ము మధు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కనీస గౌరవం కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలు ఏమున్నాయి అని కూడా ఎమ్మెల్యే అడగలేదని అందుకే బి ఆర్ఎస్ పార్టీని వీడినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి లు తెలకపల్లి ఎంపీపీ కొమ్ము మధుకు కాంగ్రెస్ పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలకపల్లి జెడ్పిటిసి సుమిత్ర,తాడూరు



జెడ్పిటిసి రోహిణి గట్టు నెల్లికుదురు ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు మనోహర్ రెడ్డి, వారణాసి శ్రీనివాసులు, జిలాని బాబా, రాముడు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి నాంది : ఎంపీ



నవతెలంగాణ -వంగూరు

టిఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వంగూరు మండలంలోని చింతపల్లి గ్రామానికి చేరుకొని విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైట్రిక్ సాధించుటకు మీరందరూ కృషి చేయాలన్నారు. దండుబాట సిసి రోడ్లు కళ్యాణ లక్ష్మి రైతు బంధు దళిత బంధు రైతులు పండించిన వడ్లు కొనడం ఇంటికి నల్ల ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు లక్షల కోట్లతో అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉందని అన్నారు . మూడోసారి ముచ్చటగా కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే మన నియోజకవర్గ వర్గం సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు. కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటు అభివృద్ధి కాదా చెప్పండి అని అన్నారు. ఘనత నదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆనంద్ రెడ్డి మధు సత్యం తదితరులు ఉన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ- తెలకపల్లి

అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది.ఎస్‌డిటిఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, ఎక్సైజ్ ఎస్సై అరుణలు అందించిన వివరాలు ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ ఫయాసుద్దీన్ ఆదేశం మేరకు తెల్కపల్లి ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో అక్రమంగా దాచి ఉంచిన 15 కాటన్ల మద్యం 750 ఐబి ఫుల్ బాటిళ్లు,129 ఐబి క్వార్టర్ బాటిల్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డిటిఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్,ఎక్సైజ్ ఎస్ఐ అరుణ, కానిస్టేబుల్ లు రాఘవేందర్ , రవీందర్ గౌడ్,మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దండ నుండి భారీ ర్యాలీ

వెల్దండ : ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఎన్నికల భహిరంగ సభకు వెల్దండ మండల కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీతో బయలుదేరాయి. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు వెల్దండ హనుమాన్ దేవాలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్దండ పట్టణ కేంద్రం మీదుగా భారీ ర్యాలీగా అమనగల్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి , వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవి కుమార్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

తాడూర్ : బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే, కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. తాడూరు కాంగ్రెస్ జడ్పిటిసి మందడి రోహిణి గోవర్ధన్ రెడ్డి తాడూరు ఎంపీటీసీ సభ్యురాలు సంధ రేణుక మల్లయ్య సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ మారేడు శివశంకర్ సిపిఐ మండల నాయకులు పెద్ద కురుమయ్య సిపిఐ మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మారేడు అనూష కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల రాజేష్ రెడ్డి ని గెలిపించాలని గడప గడప తిరిగారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద మల్లయ్య వంక నారాయణ ఎండి మంజు చిన్న కురుమయ్య మేస్త్రి జెట్టి నాగరాజు సాంబశివుడు కురువ రామస్వామి కుమ్మరి రాములు మహేష్ కాంగ్రెస్ గ్రామ శాఖ మరియు తదితరులు పాల్గొన్నారు,

విద్యారాణికి పిహెచ్‌డి అవార్డు

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని శ్రీ వెంకటేశ్వర సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల పాలెం ఉన్ విద్యార్థుల పాలిట విద్యాప్రదయినీ విద్యారాణికి అపూర్వ గౌరవం దక్కింది. అవిశ్రామ విద్యాసేద్యంలో పోరాడుతూ తమ జ్ఞాన పటిమకు నిదర్శనంగా నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి ఫిజిక్స్ లో పీహెచ్డీ పొందింది. డీన్, సైన్సెస్ విభాగమ మరియు చైర్మన్, బోర్డు అఫ్ స్టడీస్, సీనియర్ ప్రొఫెసర్ డా. డి. కరుణా సాగర్ పర్యవేక్షణలో "స్టడీస్ ఆన్ ద పెరఫార్మెన్స్ అఫ్ అబరేటెడ్ ఆప్టికల్ ఇమేజింగ్ సిస్టమ్స్ విత్ వేరియబుల్ అపోడైజేషన్" అనే అంశం మీద పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది.చదువుపై విద్యారాణి దినదినాభివృద్ధి చెందుతూ జీవితంలో ఎదురొస్తున్న ఎన్నో ఒడిదుడుకులను జయిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకున్నది. ఎదుగుదలకు,చక్కటి సంస్కారానికి విద్యనే ప్రధాన కారణమని భావించిన వీరు ప్రాథమిక విద్యనంత కాంతిమతి అకాడమీలో, హై స్కూల్ విద్య దీపికా మెమోరియల్ హై స్కూల్ షాద్‌నగర్‌లో చదివి అత్యుత్తమ స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇంటర్ విద్యను సెయింట్ పయస్ మహిళా జూనియర్ కళాశాల హైదరాబాద్ లోను, ఇదే



కళాశాలలో డిగ్రీ విద్యను కూడా పూర్తి చేసుకొని, డిస్టింక్షన్ లో పాస్ అయ్యారు. యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ఎంఎస్‌సి (అప్లైడ్ ఎలక్ట్రానిక్స్) కోర్సు ను పూర్తిచేసుకుని, 2008లో ఏపీపీఎస్సీ జేఎల్ అర్హత సంపాదించి ప్రభుత్వ కొలువును సంపాదించారు. విరామం అనేది లేకుండా,చదువులో ముందు ముందుకు విద్యార్థులను తీసుకుని వస్తూ, ఏపీ సెట్ అర్హతను సంపాదించారు. ప్రమోషన్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ గా ఎం వి ఎస్ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) మహబూబ్ నగర్ కు వచ్చి పనిచేశారు.ఆ తర్వాత ట్రాన్స్ఫర్ లో పాలెం డిగ్రీ కళాశాలకు వచ్చి ప్రిన్సిపల్ గా పదవీ బాధ్యతలు చేబట్టి 2017 లో పీహెచ్డీ లో ప్రవేశం పొందినారు.అహర్నిశలు కృషిచేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ సీటు సంపాదించారు. సీనియర్ ప్రొఫెసర్ కరుణాసాగర్ ఆధ్వర్యంలో పరిశోధక విద్యార్థినిగా చేరినందుకు నేనేంతో అదృష్టంగా భావిస్తున్నాను. అనునిత్యం నన్ను మున్ముందుకు నడిపించిన వారు మా అమ్మశ్రీమతి డి. శ్యామల, రిటైర్డ్ హెడ్మాస్టర్, శ్రీ ఎస్. వెంకటన్న, రిటైర్డ్ ఏ.వో, నా జీవిత భాగస్వామి శ్రీ డి ప్రవీణ్ బాబు గారు, ఎయిర్ వెటరన్,ఇండియన్ ఎయిర్ ఫోర్స్ %డ% ఫార్మర్ సిఎస్డి మేనేజర్ ల ప్రోత్సాహం నన్ను ఇంతటి దానిగా చేసిందనీ, నాకు ధైర్యాన్ని ఇచ్చిందని అందుకే నేను ఈ స్థాయికి ఎదిగానని అభిప్రాయపడ్డారు. వీరికి నేను ఏమిచ్చినా రుణము తీర్చుకోలేనని వారి ఆశీస్సులు నాపై ఎప్పటికీ ఉండాలని కోరారు. డాక్టరేట్ పట్టా ప్రధానము అయినందుకు తమ గురువులు,పాలెం కళాశాల అధ్యాపక అధ్యాపకేతర మరియు విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

,ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, అభివృద్ధిని చూసి ఓటు వేయండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలు 20 ఏళ్ళ నియంత పాలనకు ప్రజారంజక పాలనకు మధ్య జరిగే యుద్ధం అని అన్నారు. 90 లక్షలతో సీ.సీ రోడ్లు, 10 లక్షలతో మత్స్యకారుల సొసైటీ భవనం,10 లక్షలతో ఫిష్ మార్కెట్ ,యువకుల గ్రామస్తుల ఆరోగ్యం కొరకు 15 లక్షల ఓపెన్ జిమ్ ,10 లక్షలతోమహిళ సమైఖ్య భవనం, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి 15 కోట్లు , 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ , రైతు వేదిక 25 లక్షలు మంజూరు చేశామన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : చిన్నంబావి మండలం జూపల్లికి షాక్ ఇచ్చిన బెక్కెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి. బి.ఆర్.ఎస్ అంబేద్కర్



నేషనల్ అవార్డు గ్రహీత బి.ధారసింగ్. ఉమ్మడి వ్యవహారాల ఇంచార్జ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి. రాజు రెడ్డి ఆధ్వర్యంలో 300 వందల మంది నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.స్ పార్టీలో చేరారు.

కొల్లాపూర్ :కొల్లాపూర్ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి శివ నాయక్ ఈరోజు బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ గత 19 ఏళ్ళ పాలనలో కొల్లాపూర్ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్ ,ముక్కిడిగుండం సర్పంచ్ దశరథంనాయక్ ,లచ్చునాయక్ తాండ సర్పంచ్ శంకర్ నాయక్ , పార్టీ అధ్యక్షులు లాలు నాయక్, దూధ్య నాయక్ , సీనియర్ నాయకులు బొట్యా, తరియ నాయక్, ఎఫ్.అర్ సి కమిటీ చైర్మన్ చిన్న గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : చింతకుంట గ్రామ మాజీ సర్పంచు కృష్ణ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాండ్ల శ్రీనివాస్ నాయుడు, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిన్న కోటయ్య, విద్యాకమిటీ మాజీ అధ్యక్షులు బాలయ్య నాయుడు, సురేందర్ యాదవ్, చింతం బక్కయ్య, చింతం పీర్ బాష, చింతం బాల్ చందర్, జి.సురేష్,కరుణాకర్ గౌడ్, నిరంజన్ గౌడ్, యం.కృష్ణయ్య, అనుపటి అంజనేయులు, అనుపటి బుచ్చన్న, శేషన్న గౌడ్, కుమ్మరి రాముడు, బీసయ్య, బోయ రాము, కర్రోళ్ల అశోక్, అనుపటి అంజనేయులు, మోట బాలకృష్ణ, కురువ మధు, కురువ రమేష్, అనుపటి నాగి, చింతం మల్లేష్. తదితరులు నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవ ర్ధన్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గత 19 ఏళ్ళ పాలనలో కొల్లాపూర్ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, కొల్లాపూర్ నియోజక వర్గంలో బీరం హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని..అభివృద్ధిని చూసి మేము అందరం వారి అధ్వర్యంలో కలిసి పనిచేయాలని బీఆర్ఎస్ లో చేరుతున్నమన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దూ రెడ్డి సురేందర్ రెడ్డి, సురేష్, చామంతి రాజు, తిరుపతయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

నవ తెలంగాణ పెబ్బేరు

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థి మెగా రెడ్డి సతీమణి టి శారద అన్నారు. శనివారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తుందని ఆమె అన్నారు. సోనియా గాంధీ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అట్టడుగు వర్గాలకు చేరలేదని ఆమె విమర్శించారు. వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ అక్కి సుశీల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్కు మద్దతుగా సినీ నటి భావన రోడ్ షో



వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ మేఘారెడ్డి తరపున మహాత్మ సినీనటి భావన పెబ్బేరులో శనివారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. అంతకుముందు ముదిరాజ్ కుటుంబాలతో ఆమె సమావేశం నిర్వహించి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. పెబ్బేరు సుభాష్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్తో గెలిపించాలని ఆమె నినాదించారు.

ఈవీఎం వేర్ హౌస్ తనిఖీ

వనపర్తి : ఈవీఎం వేర్ హౌస్ ను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ శనివారం తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈవీఎం వేర్ హౌస్ ను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆత్మకూరు మండలం ఓటర్లు 30,563.,

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలో మొత్తం 30,563 ఓటర్లు ఉన్నట్లు మండల తాసిల్దార్ రాజు తెలిపారు. మండలంలో 35 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి వాటిలో మౌలిక వసతులు కల్పించినట్లు అలాగే ఓటర్ స్లిప్ ల పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు .మండలంలో అత్యధిక ఓటర్లు గల పోలింగ్ కేంద్రం పిఎస్ నెంబర్ 188 నందు ఓటర్లు(1264) ఉన్నారు. అదేవిధంగా అతి తక్కువ ఓటర్లు గల పోలింగ్ బూత్ నెంబర్ 199 వీరరాఘవపురం (355) ఓటర్లు ఉన్నారు. ఈనెల 30న ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

నేడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నేడు టిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇట్టి ప్రచారానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించాలి

జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా

నవతెలంగాణ- వనపర్తి

నవంబర్ 30న వనపర్తి నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, నాయకులు సహకరించాలని వనపర్తి ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా అన్నారు. శనివారం ఉదయం ఐ.డి. ఒ.సి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి అన్ని రాజకియ పార్టీ ప్రతినిధులు, అభ్యర్థులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు వివరిస్తూ నవంబర్ 30 నాడు ఉదయం 5.30 గంటలకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ, అందువల్ల సమయానికి ఏజెంట్లను ఉండేవిధంగా చూసుకోవాలని తెలియజేసారు. ఒకవేళ సమయానికి ఏజెంట్లు రానిపక్షంలో మైక్రో అబ్జర్వర్, పోలింగ్ సిబ్బంది, ఉన్న ఎజెంట్లతో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ రోజున 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నలుగురు కంటే ఎక్కువ మంది ఒకచోట ఎక్కడ గుమికుడవద్దని నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా చర్యలు తీసుకోవడం తప్పదని తెలిపారు. ఓటు వేసిన వారు, వేయాల్సిన వారు నేరుగా ఓటు వేసి ఇళ్ళకు వెళ్లిపోవాలని



సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. హెూమ్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని, ఈ రోజు నుండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అత్యవసర సేవల విభాగం వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వద్ద సైతం ఏర్పాటు చేసుకోవచ్చని తెలియజేశారు. రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజానికమునకు తెలియజేయడం ఏమనగా నాక్లయింట్ **M/s Fincare small Finance Bank** బుసిరెడ్డి అశోక్ రెడ్డి అతని తండ్రి గారు అయినా బుసిరెడ్డి సత్యశీలా రెడ్డి సంబందించిన ఇంటి నెంబర్ 1-83 నల్లవెల్లి గ్రామం నాకు సంబంధించిన డ్యాకుమెంట్ నెంబర్ 6719/ 2022 మోర్టిగేజ్ చేసుకోని అప్పుయివ్వటనీకి ఫైల్ ప్రాసెస్ చేస్తున్నారు.ఇట్టి అస్తిపై ఎవరికైనా హక్కు లేదా అభ్యంతరాలు ఉంటే ఆ తేది నుండి 7 రోజులలో నా ఆఫీసులొని సదురు బ్యాంకులో కానీ తెల్పుగలరు.ఎలాంటి అభ్యాంతరాలు లేని పక్షంలో మా క్లాయింట్ మోర్టిగేజ్ చేసుకుని లోన్ ప్రాసెస్ కంప్లీట్ చేయగలరని తెలియజేయడం అయ్యినాది.

B.Gopal Reddl
ADVOCATE
Vallabh nagar
Wanaparthy
9490007106

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు ,అమరచింత., పట్టణాలలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఇల్లు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఆరో వార్డు నందు పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, రామ లక్ష్మారెడ్డి, మహేష్, వడ్డే నరసింహ, పదో వార్డు తొమ్మిదో వార్డు నందు వడ్డే మన్యం, శంకర్ ,వెంకట్ నరసింహారావు ,రవికాంత్, రఫిక్ ,వడ్డే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత పట్టనాలలో శనివారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగింది.రెండో వార్డ్ నందు టిఆర్ఎస్ పార్టీ తరపున మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మహమ్మద్ పాషా, హసన్ ,తోట రవి, నాలుగో వార్డ్ నందు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, శ్రీను, మెట్ల అరుణ్ ,కురుమూర్తి ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం

వీపనగండ్ల : ఇందిరమ్మ రాజ్యం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మాజీ మండల రైతు బంధు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్ ఎంపిటిసిల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, వెంకట రాజయ్య అన్నారు మండల పరిధిలోని కల్వరాళ్ల , పుల్గర్ చర్ల, వీపనగండ్ల, సంపత్ రావు పల్లి, గోవర్ధనగిరి, పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో, పుల్గర్ చర్ల గ్రామ ఉపసర్పంచ్ నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి, కృష్ణయ్య, కురుమయ్య, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

బీరం సమక్షంలో బారసలో గిరిజన యువకులు చేరిక

నవతెలంగాణ వీపనగండ్ల.

మండల పరిధిలోని వల్లభాపురం తండా గ్రామపంచాయతీ పరది లో ఉన్న చిన్న తండా గిరిజన యువకులు తండాకు చెందిన ఆర్ శంకర్, బి ఆర్ ఎస్ మండల నాయకులు బాలచందర్ ఆధ్వర్యంలో శనివారం రోజు జమ్మాపూర్ గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో 20 మంది గిరిజన యువకులు బిఆర్ఎస్ పార్టీలోచేరారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల వార్డు నెంబర్ నారాయణరెడ్డి, చిన్న తండా గిరి రమేష్ శంకర్ పవన్ బాబు రాము లాలు జానీయా భాష తిరుపతి నారాయణ శంకర్ తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HONOURABLE PRL.SENIOR CIVIL JUDGE AT WANAPARTHY
I.A.No. 149 of 2017
IN
O.S.No.99 OF 2015

Between
యండి.జబ్బార్ మరియు ఇతరులు .....వాది
మరియు
యండి.యూసుఫ్ మారితు ఇతరులు .....ప్రతివాదులు

కోర్టు వారి నోటీస్

To
7.సబియా బేగం **W/o M.A.** ఖలీల్,వయస్సు;40 సంవత్సరాలు,నివాసం సైదాబాద్ హైదరాబాద్,ప్రస్తుతం;సంకిరెడ్డిపల్లి గ్రామం,, కొత్తకోట మండలం
8.షపియా బేగం **W/o** అహ్మద్,వయసు;38 సంవత్సరాలు,నివాసం నియర్ బస్ స్టాండ్, నాగర్‌కర్నూల్
9.సమీనా బేగం **D/o M.D.**యూసుఫ్,వయసు;31సంవత్సరాలు,నివాసం ఇంటి నం.26-123,గాంధీ నగర్,వనపర్తి.

ఇందు మూలంగా పై వ్యక్తులకు తెలియజేయటం ఏమనగా మీ పై పైనా ఉన్నా కోర్టులో డిక్లరేషన్ టూ డిక్లేర్ ది **plaintiff 1/5** ఆఫ్ షేర్ దావా వేచి ఉన్నారు.ఈ దావాలో వాది **Section 5 limitation act** పిటిషన్ వేసియన్నారు.ఇట్టి పిటిషన్‌లో తమకి కోర్టు నుండి చాలా సార్లు నోటీస్ పంపి ఉన్నాము.కానీ మీరు వుద్దేశ్యక పూర్వకంగా వాటిని తిరస్కరిస్తున్నారు.కావునఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు నోటీస్ జారీ చేయటం జరిగింది.

పై పిటిషన్ తేది;29-11-2023 నాడు వాయిదా వేయబడి ఉన్నది.కావున పై తేది రోజున ఉదయం10;30 నిమిషాలకు పైనా తెలిపిన కోర్టులో మీరు గాని మీ అనుమతి పొందిన వ్యక్తి గాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలసి ఉన్నది.లేని పక్షంలో పిటిషన్‌ను మీకు వ్యతిరేకంగా నిర్ణయించబడుతుంది.

"కోర్టు వారి ఉత్తర్వులతో"
బక్షి చంద్రశేఖర్ రావు
యండి.మహమూద్
ఎస్.రవీందర్ & ఎల్.రాముడు
యం.కరుణాకర్
న్యాయవాదులు
రామ్ నగర్,వనపర్తి
సెల్;9440704432,9394022382

IN THE COURT OF THE HONOURABLE PRL.SENIOR CIVIL JUDGE AT WANAPARTHY
I.A.No. 63 of 2021
IN
O.S.No.99 OF 2015

Between
యండి. జబ్బార్ మరియు ఇతరులు .....వాది
మరియు
యండి. యూసుఫ్ మారితు ఇతరులు .....ప్రతివాదులు

కోర్టు వారి నోటీస్

To
7.సబియా బేగం **W/o M.A.** ఖలీల్,వయస్సు;40 సంవత్సరాలు,నివాసం సైదాబాద్ హైదరాబాద్,ప్రస్తుతం;సంకిరెడ్డిపల్లి గ్రామం,, కొత్తకోట మండలం
8.షపియా బేగం **W/o** అహ్మద్,వయసు;38 సంవత్సరాలు,నివాసం నియర్ బస్ స్టాండ్, నాగర్‌కర్నూల్
9.సమీనా బేగం **D/o M.D.**యూసుఫ్,వయసు;31సంవత్సరాలు,నివాసం ఇంటి నం.26-123,గాంధీ నగర్,వనపర్తి.

ఇందు మూలంగా పై వ్యక్తులకు తెలియజేయటం ఏమనగా మీ పై పైనా ఉన్నా కోర్టులో డిక్లరేషన్ టూ డిక్లేర్ ది **plaintiff 1/5** ఆఫ్ షేర్ దావా వేచి ఉన్నారు.ఈ దావాలో వాది **ORDER 22 RULE 4OF CPC** పిటిషన్ వేసియన్నారు.ఇట్టి పిటిషన్‌లో తమకి కోర్టు నుండి చాలా సార్లు నోటీస్ పంపి ఉన్నాము. కానీ మీరు వుద్దేశ్యక పూర్వకంగా వాటిని తిరస్కరిస్తున్నారు.కావునఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు నోటీస్ జారీ చేయటం జరిగింది.

పై పిటిషన్ తేది;29-11-2023 నాడు వాయిదా వేయబడి ఉన్నది.కావున పై తేది రోజున ఉదయం10;30 నిమిషాలకు పైనా తెలిపిన కోర్టులో మీరు గాని మీ అనుమతి పొందిన వ్యక్తి గాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలసి ఉన్నది.లేని పక్షంలో పిటిషన్‌ను మీకు వ్యతిరేకంగా నిర్ణయించబడుతుంది.

"కోర్టు వారి ఉత్తర్వులతో"
బక్షి చంద్రశేఖర్ రావు
యండి.మహమూద్
ఎస్.రవీందర్ & ఎల్.రాముడు
యం.కరుణాకర్
న్యాయవాదులు
రామ్ నగర్,వనపర్తి
సెల్;9440704432,9394022382

IN THE COURT OF THE HONOURABLE PRL.SENIOR CIVIL JUDGE AT WANAPARTHY
I.A.No. 147 of 2017
IN
O.S.No.99 OF 2015

Between
యండి. జబ్బార్ మరియు ఇతరులు .....వాది
మరియు
యండి. యూసుఫ్ మారితు ఇతరులు
కోర్టు వారి నోటీస్

To
7.సబియా బేగం **W/o M.A.** ఖలీల్,వయస్సు;40 సంవత్సరాలు,నివాసం సైదాబాద్ హైదరాబాద్,ప్రస్తుతం;సంకిరెడ్డిపల్లి గ్రామం,, కొత్తకోట మండలం
8.షపియా బేగం **W/o** అహ్మద్,వయసు;38 సంవత్సరాలు,నివాసం నియర్ బస్ స్టాండ్, నాగర్‌కర్నూల్
9.సమీనా బేగం **D/o M.D.**యూసుఫ్,వయసు;31సంవత్సరాలు,నివాసం ఇంటి నం.26-123,గాంధీ నగర్,వనపర్తి.

ఇందు మూలంగా పై వ్యక్తులకు తెలియజేయటం ఏమనగా మీ పై పైనా ఉన్నా కోర్టులో డిక్లరేషన్ టూ డిక్లేర్ ది **plaintiff 1/5** ఆఫ్ షేర్ దావా వేచి ఉన్నారు.ఈ దావా లో వాది **Section 5 limitation act** పిటిషన్ వేసియన్నారు.ఇట్టి పిటిషన్‌లో తమకి కోర్టు నుండి చాలా సార్లు నోటీస్ పంపి ఉన్నాము.కానీ మీరు వుద్దేశ్యక పూర్వకంగా వాటిని తిరస్కరిస్తున్నారు.కావునఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు నోటీస్ జారీ చేయటం జరిగింది.

పై పిటిషన్ తేది;29-11-2023 నాడు వాయిదా వేయబడి ఉన్నది.కావున పై తేది రోజున ఉదయం10;30 నిమిషాలకు పైనా తెలిపిన కోర్టులో మీరు గాని మీ అనుమతి పొందిన వ్యక్తి గాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలసి ఉన్నది.లేని పక్షంలో పిటిషన్‌ను మీకు వ్యతిరేకంగా నిర్ణయించబడుతుంది.

"కోర్టు వారి ఉత్తర్వులతో"
బక్షి చంద్రశేఖర్ రావు
యండి.మహమూద్
ఎస్.రవీందర్ & ఎల్.రాముడు
యం.కరుణాకర్
న్యాయవాదులు
రామ్ నగర్,వనపర్తి
సెల్;9440704432,9394022382

IN THE COURT OF THE HONOURABLE PRL.SENIOR CIVIL JUDGE AT WANAPARTHY
I.A.No. 62 of 2021
IN
O.S.No.99 OF 2015

Between
యండి. జబ్బార్ మరియు ఇతరులు .....వాది
మరియు
యండి. యూసుఫ్ మారితు ఇతరులు .....ప్రతివాదులు

కోర్టు వారి నోటీస్

To
4.ఆమీన బేగం **W/o MD.**సుల్తాన్ వయసు; 32 సంవత్సరాలు,నివాసం**H.No**24-124, గాంధీనగర్,వనపర్తి.
7.సబియా బేగం **W/o M.A.** ఖలీల్,వయస్సు;40 సంవత్సరాలు,నివాసం సైదాబాద్ హైదరాబాద్,ప్రస్తుతం;సంకిరెడ్డిపల్లి గ్రామం,, కొత్తకోట మండలం
8.షపియా బేగం **W/o** అహ్మద్,వయసు;38 సంవత్సరాలు,నివాసం నియర్ బస్ స్టాండ్, నాగర్‌కర్నూల్
9.సమీనా బేగం **D/o M.D.**యూసుఫ్,వయసు;31సంవత్సరాలు,నివాసం ఇంటి నం.26-123,గాంధీ నగర్,వనపర్తి.

ఇందు మూలంగా పై వ్యక్తులకు తెలియజేయటం ఏమనగా మీ పై పైనా ఉన్నా కోర్టులో డిక్లరేషన్ టూ డిక్లేర్ ది **plaintiff 1/5** ఆఫ్ షేర్ దావా వేచి ఉన్నారు.ఈ దావాలో వాది **ORDER 22 RULE 4OF CPC** పిటిషన్ వేసియన్నారు.ఇట్టి పిటిషన్‌లో తమకి కోర్టు నుండి చాలా సార్లు నోటీస్ పంపి ఉన్నాము. కానీ మీరు వుద్దేశ్యక పూర్వకంగా వాటిని తిరస్కరిస్తున్నారు.కావునఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు నోటీస్ జారీ చేయటం జరిగింది.

పై పిటిషన్ తేది;29-11-2023 నాడు వాయిదా వేయబడి ఉన్నది.కావున పై తేది రోజున ఉదయం10;30 నిమిషాలకు పైనా తెలిపిన కోర్టులో మీరు గాని మీ అనుమతి పొందిన వ్యక్తి గాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలసి ఉన్నది.లేని పక్షంలో పిటిషన్‌ను మీకు వ్యతిరేకంగా నిర్ణయించబడుతుంది.

"కోర్టు వారి ఉత్తర్వులతో"
బక్షి చంద్రశేఖర్ రావు
యండి.మహమూద్
ఎస్.రవీందర్ & ఎల్.రాముడు
యం.కరుణాకర్
న్యాయవాదులు
రామ్ నగర్,వనపర్తి
సెల్;9440704432,9394022382

పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని రెవెన్యూ కలెక్టర్ చాంబర్ లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్మికశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖాధికారులతో ఆయన సమావేశం అయ్యారు. అయన మాట్లాడుతూ బడీ ఈడు పిల్లలు విద్యాహక్కు చట్టం ప్రకారం స్వేచ్ఛగా చదువుకోవాలని, వారిని బడిబయట తిరగకుండా పనిలో పెట్టుకుంటే లేబర్ చట్టం ప్రకారం నేరస్తులవుతారని అన్నారు. గట్టు మండలం విద్యలో అత్యంత వెనకబడిందన్నారు.



పాఠశాలలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలన్నారు. 6 నుంచి 18 ఏళ్ల వయసు గల పిల్లలను చదుకోనీకుండా పనిలో పెట్టుకున్న యజమానులను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలు ఎక్కడైనా పనిచేస్తుంటే ఫిర్యాదు చేయాలని అన్నారు. చిన్న పిల్లల హక్కులను కాపాడటానికి 365 రోజులపాటు రోజుకు 24 గంటలు టోల్ ఫ్రీ నంబర్ 1098 పనిచేస్తుందని, టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు అక్కడికి చేరుకొని వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. జిల్లా చైల్డ్ లైన్ యూనిట్ లో కార్మికశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, సామాజిక కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా లేబర్ అధికారి మహేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ముషాయిదా బేగం, సీడబ్ల్యూసీ చైర్మన్ సహదేవ్, మెంబర్ శైలజ, సామాజిక కార్యకర్త పద్మ, డీసీపీ యూనిట్, చైల్డ్ లైన్ యూనిట్ సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ- కోస్గి

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్రియాంక గాంధీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నామని శనివారం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 27న కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ రానున్న సందర్భంగా కోసిగి నుండి తాండూరుకు వెళ్లే ప్రధాన రహదారి కుడివైపున ఏలిప్యాడ్, బహిరంగ సభ స్థలం, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, బ్యారికెట్స్, పార్కింగ్, బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ మొదలగు విషయాలపై అధికారులకు భద్రత పరమైన సూచనలు చేశామన్నారు. అనంతరం కేంద్ర బలగాలచే మున్సిపాలిటీలోని తెలుగు వీధి, మున్నూరు వీధి, హట్కర్ వాడ, రామాలయం చౌరస్తా, బాహేర్ పేట్, వినాయక్ నగర్, శివాజీ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చును చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణ దేంగా పనిచేస్తున్నామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జనార్ధన్, ఎస్ఐ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

తాము బీఆర్ఎస్‌కే మద్దతు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ముస్లిం జేఏసీ పేరుతో కొందరు ముస్లిం మనోభావాలను కించపరిచే కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలంటూ తీసుకున్న విధానం సరైనది కాదని తాను మాత్రం బిఆర్ఎస్ పార్టీకి మద్దతిస్తామని తిమ్మాజిపేట మండలానికి చెందిన ముస్లిం నాయకులు కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ అబ్దుల్‌అలీ ఆయ్యుబ్ ఖాన్ రజాక్ రఫీక్‌లు తెలిపారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలోని జిల్లా ఖాజి నివాసంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజానికి పూర్తి సమాచారం ఇవ్వకుండానే కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని తాము ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని గ్రహించి ముస్లిం బిఆర్ఎస్ కు మద్దతు తెలపాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాన జమాతుల్ ఉలేమా హింద్ బి.ఆర్.ఎస్ కి మద్దతు తెలపడంపై హర్షిస్తున్నామని తెలిపారు. నాగర్ కర్నూల్ ముస్లిం మేధావులు బిఆర్ఎస్‌కే మద్దతు ప్రకటిస్తు న్నారని ముస్లిలు తెలిపారు. ఈసమావేశంలో ముస్లిం నాయకులు అబ్దుల్ వహీద్ రఫిక్ హైమద్ కులేది అశ్వక్ సైఫుద్దీన్ , ఇబ్రహీం, షోయబ్ ఖాద్రీ షోయబ్ ,అతీక్ ,నవీద్ ,సాజీద్ లు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పీజీ సెంటరు గద్వాలలో శనివారం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ న్యాయ దినోత్సవం (సంవిధాన్ దివస్) పురస్కరించుకొని పీజీ సెంటరు గద్వాలలో న్యాయ అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రథమశ్రేణి సెషన్ కోర్టు న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీమతి అనీ రోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగం గురించి తెలుపుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు బాధ్యతలను గురించి న్యాయపరమైన సూచనలు, సలహాలు, న్యాయ పరమైన పరిజ్ఞానం అందరికీ ఉండాలని చెప్పారు. జిల్లా న్యాయ సేవా అథారిటీ, సెక్రటరీ కం ప్రిన్సిపల్, సీనియర్ సివిల్ జడ్జ్ గద్వాల, గౌరవనీయులు ఘంటా కవితాదేవి వివిధ సామాజిక అంశాలతో కూడిన క్రమశిక్షణ, వ్యక్తిత్వం, లక్ష్యం, మొదలగు విషయాలు దృష్టిలో పెట్టుకొని చట్టాలపై అవగాహన ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.రాజశేఖర్ రెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గద్వాల గారు పాల్గొన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులతో, అధ్యాపకులతో మాట్లాడారు . హాస్టల్‌లో వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టుకు సంబంధించిన న్యాయ నిపుణులు, సిబ్బంది ,మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర బృందము తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తుంది : ఎస్ఆర్ రెడ్డి





నవ తెలంగాణ - నారాయణ పేట టౌన్

నారాయణపేట నియోజకవర్గంలో ఎస్. రాజేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎస్ఆర్ రెడ్డి అన్నారు. శనివారం మరికల్ మండల పరిధిలోని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. మద్దెల బీడు గ్రామ ప్రజలు దాదాపు 30 మంది వివిధ పార్టీ నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నారాయణపేట మండలంలోని తండా ప్రజలు ఎస్ ఆర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని ఈసారి అవకాశం ఇవ్వండి ఇంకా అభివృద్ధి పరుస్తానని అన్నారు. కాంగ్రెస్,బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ పథకాలు చేపడతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు గంటల విద్యుత్తు ఇస్తుందన్నారు. కెసిఆర్ ప్రతి గ్రామానికి 24 గంటల దాన్ని ఏమైనా విద్యుత్తు అందిస్తున్నారు.

అభివృద్ధి పథంలో కేశంపేట

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవతో కేశంపేట గ్రామం అన్ని వసతులతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్విని అన్నారు. శనివారం రేవల్లి మండలం కేశంపేట గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 1 కోటి 35 లక్షలతో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి కేశంపేట వరకు బిటి రోడ్డు, రూ 3లక్షల 20 వేలతో అమ్మ చెరువు వాగు నుంచి హనుమాన్ దేవాలయం వరకు బిటి నిర్మాణం, రూ 20 లక్షలతో సబ్ సెంటర్ నిర్మాణం, రూ 16 లక్షలతో జిపి భవనం నిర్మాణం, రూ 70 వేలతో బస్ షెల్టర్ నిర్మాణం, రూ 75 లక్షల 50 వేలతో 20 సిసి రోడ్డు పనులు, రూ 64 లక్షల 12 వెలతో మిషిన్ భగీరథ పథకం కింద 359 మందికి నల్లా కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని వారు వివరించారు. ఇన్ని అభివృద్ధి పనులు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని వారు ప్రజలను విజ్ఞప్తి చేశారు. నాయకులు పాల్గొన్నారు.

ఓపిఓల శిక్షణను కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ- అలంపూర్

ఎన్నికల్లో విధులు నిర్వహించే ఓపిఓలు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు .శనివారం అలంపూర్ నియోజయకవర్గానికి సంబంధించి ఎర్రవల్లి చౌరస్తాలోని ఏకశిల పాటశాల నందు నిర్వహించిన ఓపిఓ ల శిక్షణ కార్యక్రమాన్ని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి చంద్రకళ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఓపిఓ లు మొత్తం 600 మంది ఉద్యోగులు ఉన్నారని, వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకున్నారని తెలిపారు. శనివారం ఓపిఓ లు, ట్రైనర్లు ఓటు వేయనివారు ఆదివారం పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు వేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చంద్రకళ, ఎస్డిసి సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ మంజుల, సిబంది పాల్గొన్నారు.

ఉద్యోగులు అందరితో ప్రతిజ్ఞ



నవతెలంగాణ - వనపర్తి

"కుల, మత భేద భావాలు లేకుండా ప్రలోభాలకు ఆశపడకుండా నా ఓటును తప్పకుండా వేస్తాను" అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ప్రతిజ్ఞ చేయించారు. శనివారం ఉదయం ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను వివరిస్తూ నవంబర్ 30 న వనపర్తి నియోజకవర్గంలోనీ ప్రతి ఓటరు తన ఓటును వినియోగించుకునే విధంగా ఒకరి నుండి పది మందికి అవగాహన ప్రచారం చేయాలని ఉద్యోగులను సూంచారు. గత ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 81 శాతం పోలింగ్ జరిగిందని, ఈసారి 90 శాతం మించే విధంగా ప్రతి ఒక్కరూ తన ఓటు ను వేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కుల మత జాతి భేదం చూడకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వ్యక్తికీ ధైర్యంగా ఓటు వేసేందుకుప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని ఆకాంక్షించారు.

పోస్టల్ బ్యాలెట్ ఎక్కడ వేయాలి

• గందరగోళానికి గురవుతున్న పోలింగ్ అధికారులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఎక్కడ వేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని %హీరాణ% డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ అధికారుల శిక్షణ శిబిరానికి ఇతర నియోజకవర్గాల నుండి ఉద్యోగులు వచ్చారు. శిక్షణ శిబిరంలోని పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించే విధంగా ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసినప్పటికీ వనపర్తి జిల్లా నుండి వచ్చిన ఉపాధ్యాయ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వలేదని దీంతో తాము గందరగోళానికి గురవుతున్నామని నవ తెలంగాణతో ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందని పలువురు ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని పలువురు ఉద్యోగులు తెలిపారు.

